


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 22 ఫిబ్రవరి 2026

పేజీలు 8


- రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం
- కార్యాలయం పైకి కోడిగుడ్లు, టమోటాలు విసిరిన కార్యకర్తలు
- నిరసనలో పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌కుమార్‌రెడ్డి
- దాడిని ఖండించిన ఏఐసీసీ సభ్యుడు లక్ష్మీనరసింహయాదవ్
- భాజాపా కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తామన్న మల్లికార్జునయాదవ్

# కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడించిన భాజాపా

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ఢిల్లీలో ఏఐ ప్రపంచ వ్యాప్త సమ్మిట్ నిర్వహిస్తోన్న ప్రాంతానికి వెళ్లి కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగం ఎన్ఎస్‌యుఐ నిరసన చేయడం దేశద్రోహమని ఆరోపిస్తూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం కర్నూలు జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని భారతీయ జనతాపార్టీ, భారతీయ యువమోర్చా ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యాలయం మీదకు కోడిగుడ్లు, టమోటాలు విసిరే ప్రయత్నం చేశారు. భాజపా ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో పోలీసులు భారీగా మొహరించారు. ముట్టడి సందర్భంగా భాజపా శ్రేణులు కాంగ్రెస్‌పార్టీకి

మిగతా 2లో



జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడించి పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బీజేవైఎం శ్రేణులు



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ శ్రేణులు

## తప్పు ఒప్పుకోండి..

# లేకపోతే శిక్ష తప్పదు

- తిరుమల వెళ్లి వెంకన్న ముందు లెంపలు వేసుకోండి
- ఏడుకొండల వాడి చిత్రపటాలను అవమానించిన వైకాపా ఎమ్మెల్సీలు
- వైసీపీ అధ్యక్షుడిని మార్చుకోండి..ఖర్చులు భరిస్తా
- వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి సూచించిన మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఇలవేలు పు తిరుమల వెంకటేశ్వరస్వామి సన్నిధికి వెళ్లి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించామని ఒప్పుకోవాలని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి టి.జి.భరత్ సూచించారు. తన కారణంగానే వెంకన్న లడ్డూ ప్రసాదం అపవిత్రమైందని జగన్మోహన్‌రెడ్డి అంగీకరించాలనిఆయన డిమాండ్ చేశారు. తప్పు ఒప్పుకోకపోతే వెంకటేశ్వరస్వామి చూస్తూ ఊరుకోడని, తగిన శిక్ష వేస్తాడని, ఇప్పటికే అసెంబ్లీలో రెండంకెలకే పరిమితమైన వైసీపీ ఎమ్మెల్యేల సంఖ్య ఒక్క అంకెకే పరిమితమవుతుందని ఆయన హెచ్చరించారు. చెప్పులు ధరించిన కాళ్లతో వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో వైకాపా ఎమ్మెల్సీలు శాసనమండలిలోకి

మిగతా 2లో



సంకల్ భాగ్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో సంప్రోక్షణ నిర్వహిస్తున్న రాష్ట్ర మంత్రి టీ జీ భరత్, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెదేపా శ్రేణులు

## అంకురార్పణతో ప్రారంభమైన

# బ్రహ్మోత్సవాలు

- దిగువ అహోబిలంలో ఘనంగా గో సేవ
- అహోబిలేసుని సన్నిధిలో భద్రాచలం నరసింహస్వామి దీక్షాపరులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో శనివారం అంకురార్పణతో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విఎల్ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు,

మిగతా 2లో





# దేశ ప్రతిష్టను దిగజార్చిన యూత్ కాంగ్రెస్

- కాంగ్రెస్ గుండాలకు ఖబడ్దార్
- నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వికజిత్ భారత్ లక్ష్యంగా ప్రపంచ టెక్ దిగ్గజాలతో నిర్వహించిన ఏఐ సమిట్‌లోకి యూత్ కాంగ్రెస్ నాయకులు దూరి అర్ధనగ్న ప్రదర్శనతో దేశ ప్రతిష్ట దిగజార్చారని నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో అభిరుచి మధు నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులను హెచ్చరిస్తూ

మిగతా 2లో




భారీ ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యార్థి పై లైంగిక దాడి..?

- అర్ధరాత్రి ఆ విద్యార్థికి నరకం..!!



లైంగిక దాడికి గురైన బాలుడు

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఆలూరు మండలం ఓ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి పై తోటి విద్యార్థులే అమానుషానికి ఒడిగట్టారు. అర్ధరాత్రి సమయంలో ముగ్గురు విద్యార్థులు కలిసి బాధితుడిపై అత్యాచారానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపుతోంది. విద్య నేర్చుకోవాల్సిన పాఠశాల ఆ విద్యార్థికి నరకాన్ని చూపించింది. రక్షణగా ఉండాల్సిన పాఠశాల భయానక కేంద్రంగా మారిపోయింది. కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికేరి గురుకుల పాఠశాలలో ఈ ఘోరం జరిగింది.

మిగతా 2లో

# తప్పు ఒప్పుకోండి..లేకపోతే శిక్ష తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశించడంతో పాటు స్వామి చిత్రపటాలను అపవిత్రం చేశారని ఆరోపిస్తూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సంకల్‌బాగ్‌లోని వెంకటేశ్వరస్వామిఆలయంలోనిర్వహించిన సంప్రోక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని సాక్షాత్తు అప్పటి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అంగీకరించినా వైకాపా శ్రేణులు తప్పేమీ జరగలేదని బుకాయించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పదే పదే ఇదే విషయాన్ని వారు ప్రస్తావిస్తున్న తీరు చూస్తుంటేనే తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారన్నది స్పష్టమవుతోందని ఆయన పేర్కొన్నారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారాన్నది సిట్ కూడా తేల్చి చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అత్యంత విలువైన శాసనసభా సమావేశాల్లో ప్రజా సమస్యలు గాలికి వదిలేసి లడ్డూ ప్రసాదం అంశాన్ని పదేపదే చర్చకు తీసుకువస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండతోనే లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారన్నది సుస్పష్టమని ఆయన చెప్పారు. జగన్ దీన్ని అంగీకరిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. జగన్మోహన్‌రెడ్డి అంగీకరిస్తే భగవంతుడు కాస్తంతైనా శిక్ష తగ్గిస్తాడని మంత్రి భరత్ అన్నారు.

తప్పుల మీద తప్పులు చేస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థానంలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలని వైసీపీ శ్రేణులకు సూచించిన మంత్రి టి.జి.భరత్ ఎన్నికల కోసం అయ్యే ఖర్చును భరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ విషయం వైసీపీనే పదేపదే ప్రస్తావిస్తోందని, అసెంబ్లీ ప్రజా సమస్యలు చర్చించే అవకాశం లేకుండా చేస్తోందని ఆయన విరుచుకుపడ్డారు.

హిందువుల నమ్మకాలను దెబ్బతీస్తున్న వైకాపా : గుడిసె కృష్ణమ్మ

వైఎస్సార్సీపి హిందువుల విశ్వాసాలను, నమ్మకాలను దెబ్బతీస్తోందని తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆరోపించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వరస్వామి భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపి వారి విశ్వాసాలపై కోలుకోలేని దెబ్బ తీసారని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రముఖ ఆలయాల్లోని లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారని ఆమె ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం నియమించిన సిట్ దీన్ని నిర్ధారించినా వైకాపా నేతలు తమ తప్పేమీ లేదని బొంకుతున్నారని ఆమె అన్నారు. దేవుడు చూస్తూ ఊరుకోడని, వారికి తగిన శిక్ష వేస్తాడని ఆమె హెచ్చరించారు. హిందువుల పట్ల వైకాపా తీరు విచిత్రంగా ఉందని ఆమె అన్నారు.

లడ్డూ ప్రసాదంలో విషయంలో కల్తీ చేశామని జగన్మోహన్‌రెడ్డి అండ్ కో అంగీకరించాలని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. లడ్డూ కల్తీ విషయంలో హిందువులు వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్ర మంలో సోమిశెట్టి నవీన్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమిశెట్టి శ్రీకాంత్, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ వాయుగండ్ల కౌశిక్, మార్కెట్ యార్డు వైఎస్ చైర్మన్ శేషగిరిశెట్టి, డైరెక్టర్ మారుతి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ముట్టడించిన భాజాపా

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలోకి వెళ్లేందుకు భాజపా, బీజైవైఎం శ్రేణులు ప్రయత్నించాయి. ఈ సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా భాజపా కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యాలయం ముందున్న రాహుల్‌గాంధీ ఫెక్లీలను చించేశారు. కాంగ్రెస్‌పార్టీ దేశద్రోహానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ ఆ పార్టీని నిషేధించాలని కాషాయ శ్రేణులు డిమాండ్ చేశాయి. దీన్ని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి.

ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏఐపై ఢిల్లీలో జరుగు తున్న ప్రపంచ వ్యాప్త సదస్సు వద్దకు వెళ్లి ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు నిరసన చేయడం దేశద్రోహమని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ అగ్రశేణి నాయకుడు రాహుల్‌గాంధీ ప్రపంచ దేశాలకు వెళ్లి భారత్ పరువు తీస్తుంటే ఇక్కడ ఆయన శ్రేణులు ప్రపంచ దేశాల ముందు తప్పుడు ఆరోపణలు చేస్తూ నిరసనలు చేస్తున్నారని అన్నారు. దేశానికి పెట్టుబడులు తెచ్చే సమ్మిట్ వద్ద నిరసనలు చేయడమేమిటని, ఇది దేశద్రోహం కాదా? అని ఆయన ప్రశ్నించారు. దేశద్రోహానికి పాల్పడిన కాంగ్రెస్‌పార్టీని నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్‌పార్టీకి దేశద్రోహం కొత్తేమీ కాదని ఆయన అన్నారు. భారత్‌లోకి పెట్టుబడులను ఆకర్శించేందుకు ప్రధాని మోదీ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడమే కాంగ్రెస్‌పార్టీ పనిగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. దేశద్రోహానికి పాల్పడుతున్న కాంగ్రెస్‌పార్టీని, రాహుల్‌గాంధీని విడిచిపెట్టమని ఆయన చెప్పారు. రాహుల్ తన పద్ధతులు మార్చుకోకపోతే ఆయనను తగలబెట్టడానికి కూడా వెనుకాడేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నారాయణ నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు,సాయిప్రదీప్,కాశీవిశ్వనాద్, గీతామాధురి, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

**ఇది అరాచాకం : ఏఐసిసి సభ్యుడు లక్ష్మీనరసింహయాదవ్ :** ప్రజా స్వామ్యబద్ధంగా నిరసన చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, కానీ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం అరాచకమని ఏఐసిసి సభ్యుడు లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంపై భాజపా దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో జరిగిన సంఘ టన నేపథ్యంలో గల్లీలో భాజపా శ్రేణులు అల్లరి చేయడం తగదని ఆయన సూచించారు. పోలీసుల సమక్షంలోనే పార్టీ కార్యాలయంపై దాడి జరిగిందని ఆయన ఆరోపించారు. ఫెక్సీలు చించేసి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుంటే పోలీసులు ఎందుకు అడ్డుకోలేదని ఆయన ప్రశ్నించారు. తాను కర్నూలులోనే ఉన్నానని, ఢిల్లీలో నిరసన లో పాల్గొన్నానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తోందని ఆయన చెప్పారు. అమెరికాతో ట్రేడ్‌డీల్ వల్ల దేశరైతులు తీవ్రంగా నష్టపోతారని రాహుల్‌గాంధీ లోక్‌సభలో ప్రస్తావిస్తే సమాధానం చెప్పుకోలేపోతున్నారని ఆయన అన్నారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంపై దాడి చేసిన బీజేవైఎం నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యాలయంపై భాజపా శ్రేణులు దాడి చేయడాన్ని ఆ పార్టీ ఓబిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ తీవ్రంగా ఖండించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని భాజపా శ్రేణులు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంపై దాడి చేశాయని ఆయన అన్నారు. దీన్ని నిరసిస్తూ తాము రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని ఆయన చెప్పారు.

# అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



అర్చక బృందం విశ్వక్సేనుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వక్సేనుని ఊరేగింపుగా ఆలయం నుండి మండపం వద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శ్రీ రంగనాథ యతేంద్ర మహాదేశికన్ సమక్షంలో అంకురార్పణకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలో సిల్వర్ కుత్తు ఉత్సవం జరిగింది.

**నేడు అహోబిలంలో :** ఆదివారం ఎగువాహోబిలంలో ఉదయం ధ్వజారోహణం కార్యక్రమం ఉంటుందని దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ తెలిపారు. మధ్యాహ్నం అభిషేకం, భేరి పూజ, రాత్రి సింహ వాహన సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. దిగువ అహోబిలంలో అంకురార్పణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాల ప్రారంభానికి శ్రీకారం జరుగుతుందన్నారు.

**దిగువ అహోబిలంలో ఘనంగా గో సేవ :** ప్రముఖ శ్రీ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జరుగు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సుప్రభాతం మరియు గో సేవ కార్యక్రమాలు జరిగాయి. అహోబిలం మఠంలో పీఠాధిపతి స్వామి భక్తులను ఆశీర్వదించారు. అహోబిల దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో ప్రధానార్చకు లు వేణుగోపాలాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం భద్రాచలం అహోబిలం మఠం నుండి దాదాపు 200 మంది నరసింహస్వామి దీక్షాపరులు మరియు భక్త బృందం అహోబిలం లోని నవ నరసింహ స్వామి సన్నిధి యందు భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అహోబిలం మఠం నుండి శ్రీ కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో భక్తులు పాల్గొన్నారు. అహోబిల పీఠాధిపతిని భద్రాచలం నుంచి తెచ్చిన మాల మర్యాదను అహోబిల పీఠాధిపతికి అందించారు.

# దేశ ప్రతిష్టను దిగజార్చిన యూత్ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ యువ మోర్చ నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఏపి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌రెడ్డి సూచన మేరకు జిల్లా యువ మోర్చ అధ్యక్షులు వెంకటేష్, యువ మోర్చ రాష్ట్ర నాయకులు మల్లిఖార్జున ఆధ్వర్యంలో భారీగా ధర్నా నిర్వహించారు. అభిరుచి మాట్లాడుతూ కాంగ్రెస్ గుండాలను తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. కాంగ్రెస్ చర్యలను తీవ్రంగా ఖండించారు. వెంకటేష్ మాట్లాడుతూ ఏఐ సమిట్‌లో దుచర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్లిఖార్జున మాట్లాడుతూ దేశ ప్రగతిని పెంపొందిస్తున్న ప్రధాని మోడీ పాల్గొన్న సభలో ప్రవే శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, చాందిని, పసుపుల రవీంద్రకుమార్, జిల్లా కార్యదర్శి భరత్, మండల అధ్యక్షులు ఈశ్వర్, ఓబిసి నాయకులు చల్లా మధు, ఎస్సీ మోర్చ నాయకులు బాల ముని, వంశీ గౌడ్, భవానీ, కళ్యాణ్ ఆచారి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పై లైంగిక దాడి..?

(మొదటి పేజీ తరువాయి)

ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ బాలుడు పై ముగ్గురు తోటి విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో ఆబాలుడినివివస్త్రను చేసి అత్యాచారానికి పాల్పడ్డారు.నొప్పి భరించలేక బాధితుడు కేకలువేసినా..ఉపాధ్యాయులుగానీ, వార్డెన్‌గానీ పట్టించుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఉదయం బాధితుడు తన తండ్రికి ఫోన్ చేసి కన్నీరు మున్నీరు కావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.పాఠశాల యాజమాన్యం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని,కనీసం స్పందించలేదని బాధితుడి తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాధితుడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ దారుణానికి ఒడిగట్టిన వారిపై,నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

# మాతృభాష.. మన జాతి అస్తిత్వం

**-అమ్మభాషను కాపాడుకోవడం మనందరి బాధ్యత**

**-రోటరీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** “భాష అంటే కేవలం మాటలు కాదు.. అది ఒక జాతి అస్తిత్వం, విజ్ఞానానికి నిలువుటద్దం” అని ఏపీ గెజిటెడ్ అధికారుల జేఏసీ అధ్యక్షులు కేవీ కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం నంద్యాల హనీఫ్ నగర్‌లోని రోటరీ పబ్లిక్ స్కూల్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా “తెలుగు భాషా వికాసం –మన బాధ్యత” అనే సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ.. జపాన్, చైనా వంటి దేశాలు మాతృ భాషలోనే సాంకేతికతను అభివృద్ధి చేసుకున్నాయని, మనం కూడా అమ్మభాషను వదులుకోకుండా ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.ప్రముఖ సాహితీవేత్త అన్నెం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తల్లిపాలు శారీరక బలాన్ని ఇస్తే, మాతృభాష మానసిక వికాసాన్ని ఇస్తుందన్నారు. సదస్సు అధ్యక్షత వహించిన రోటరీ విద్యాసంస్థల చైర్మన్ డి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ.. తెలుగు భాషలోని సాహితీ విరుపులు మరే భాషలోనూ ఉండవన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పద్యాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ చింతల మోహన్ రావు, మల్లికార్జున, పాఠశాల ఉపాధ్యాయులు, భాషాభిమానులు పాల్గొన్నారు.

**గురుకుల పాఠశాలకు**

# మోక్షం వచ్చేనా !

**-గురుకుల పాఠశాలను పరిశీలిచిన ఏపీ ఈడబ్ల్యూఐడిసి చైర్మెన్**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలోని అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలను శనివారం ఏపీ ఈడబ్లీఐడిసి చైర్మన్ పూర్ణ చంద్రరావు పరిశీలించారు. పాఠశాల గదులు పూర్తిగా శిథిలావస్థలో ఉండడం చుసిన చైర్మన్ చలించి పోయారు. పాఠశాల పూర్తిగా శిథిలావస్థలో ఉందని, ప్రమాదం అంచున పాఠశాల సిబ్బంది,విద్యార్థులు నివసిస్తున్నారని సదురు నివేదికను ప్రభుత్వం దృష్టికి తెలుపుతానాని పేర్కొన్నారు. శిథిలావస్థ గదులకు విద్యార్థులను దూరంగా ఉంచాలని, తొందరలోనే పాఠశాల వైభవం మారుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పూర్ణ చంద్రరావు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహోబిలంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**-చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**- 284 మద్యం సీసాలు స్వాధీనం, 8 మందిపై చర్యలు ..ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్**



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శేరాన్ ఆదేశాలమేరకు శనివారం తెల్లవారుజామున అహోబిలంలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని సుమారు 50 మంది అధికారులు మరియు సిబ్బందితోఈకార్యక్రమం నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 284 మద్యం బాటిల్లను 8 మంది వ్యక్తుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. 247 విస్కీ బాటిల్లు, 37 బీర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ముఖ్య ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు మరియు అనుమానితుల ఇళ్లలో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఆహోబిలం ఒక ప్రతిష్ఠాత్మక పుణ్యక్షేత్రం అని, ఇక్కడ అక్రమ మద్యం విక్రయాలు, నాటు సారా, రౌడీయిజం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు సహించబోమని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రూరల్ సీఐ బి.వి. రమణ, ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై వరప్రసాద్, ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి, చాగలమర్రి ఎస్సై రాజారెడ్డి, పట్టణ ఎస్ఐ పీరయ్య, రుద్రవరం ఎస్సై జయప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాసనసభలో ఉమ్మడి జిల్లా రైతుల కష్టాలను ప్రస్తావించని ప్రజా ప్రతినిధులు

**-రైతుల సమస్యలపై ఇంత నిర్లక్ష్యమా..!**

**-రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి**


మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** వారం రోజులుగా శాసనసభ జరుగుతున్న ఉమ్మడి జిల్లా రైతుల కష్టనష్టాలను ప్రజా ప్రతినిధులు ప్రస్తావించకపోవడం విచారకరమని రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాసనసభలో మన జిల్లా రైతుల సమస్యలు ఏ ఒక్క ప్రజా ప్రతినిధి మాట్లాడకపోవడం విచారకరమనిరైతుల సమస్యలపై ఇంత నిర్లక్ష్యం తగదన్నారు. పక్క జిల్లా కడప లో ఆ ప్రాంతం ఎమ్మెల్సీ జమ్మలమడుగు నియోజకవర్గ రైతుల సమస్యల గురించి మాట్లాడారని రైతుల పండించిన శనగలను కొనుగోలు చేయాలని శాసనసభలో ప్రస్తావించడం జరిగిందన్నారు. మన నియోజకవర్గంలో ఉయ్యాలవాడ ,దొర్నిపాడు మండలాల్లో రైతులు శనగ పంటను విరివిగా పండించారని దిగుబడి బాగా వచ్చిందని రైతుల శనగలను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా స్థానిక శాసన సభ్యురాలు మాట్లాడకపోవడం విచారకర మన్నారు. అహోబిలం బ్రహ్మోత్సవాలకు ఎవరు రావాలో దేవుడే పిలుచుకుంటాడని కానీ మన ప్రాంత రైతుల కష్టాలను తీర్చే బాధ్యత స్థానిక ఎమ్మెల్యేగా మీదేనని ముందుగా వారి సమ స్యలను పరిష్కరించాలన్నారు. మన నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటినుండి రైతుల నుండి ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. మొక్కజొన్న మద్దతు ధర పూర్తిగా తగ్గిపోయిందని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే శనగ పంటను కూడా కొనుగోలు చేయాలన్నారు. ఆళ్లగడ్డలో మార్కెట్ యార్డ్ ఉందా లేదా అని ఆయన ప్రశ్నించారు. అన్ని మార్కెట్ యార్డ్ లో కమిటీలు ఏర్పాటు అయిన ఆళ్లగడ్డలో ఏర్పాటు కాలేదు అని ఆయన విమర్శించారు. ఆళ్లగడ్డలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడాలని డిమాండ్ చేశారు.

# మహిళల భద్రతకు పెద్దపీఠ -ఎస్సై వేణుగోపాలరాజు



**సి.బెళగల్‌మేజర్ న్యూస్ :** సి. బెళగల్ మండలం కొత్తకోట గ్రామంలో శనివారం ఎస్సై వేణుగోపాలరాజు ప్రజలకు చట్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళల భద్రతకు పెద్ద పిటా వేస్తానని,మహిళా పట్ల అనుచ్చితంగా ప్రవర్తించి వేధింపులకు గురిచేసిన,వారి జీవన భద్రతకు భంగం కలిగించిన వారిపై చట్టరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో దొంగతనలా పట్ల అప్రమతంగా,సైబర్ నేరాల పట్ల,అప్రమతంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించిన పోలీసులకు సమాచారం అందించాలని అంచించారు. అదేవిధంగా భూ సమస్యలను రెవెన్యూ పరిధిలో సమరస్యంగా పరిష్కారించుకోవాలని, చట్టాలను అతిక్రమించరాదని సూచించారు. వాహనదారులు ప్రయాణంలో హెల్మెంట్, సిటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వేణుగోపాలరాజు, కానిస్టేబుల్ శ్రీరాములు, టీడీపి యూత్ అధ్యక్షుడు హరికృష్ణ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహాలు,కలశ ప్రతిష్ఠ

**– కన్నుల పండుగగా విగ్రహ, కలశ ప్రతిష్ట**

**– స్వామివారిని దర్శించుకున్న నాయకులు**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో కొత్తగా చేపట్టిన ఆంజనేయస్వామి దేవాలయం విగ్రహాల కలశ ప్రతిష్టను చేపట్టారు. పాత ఆంజనేస్వా మి దేవాలయం స్థానంలో కొత్త దేవాలయం ను నిర్మించడం జరిగింది. ఈ దేవాలయాల్లో ఈశ్వరుని విగ్రహం, ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగాపూజలునిర్వహించారు. దాదాపుగా కోటిన్నర రూపా యలతో గ్రామస్తుల సహకారంతో నూతన దేవాలయంను నిర్మించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమాలకు వైకాపా నాయకులు మురళీరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎంపిపి లవకుశ ఈరన్న, బెట్టన్నగౌడు, వందగల్లు లక్ష్మయ్య, నరసింహులుగౌడు, బసిరెడ్డి, దొడ్డినర్సన్న, తాయన్న, తుంబిగనూరు సర్పంచ్ ఈరన్న, వెంకటరెడ్డి పాల్గొన్నారు.


స్వామివారిని దర్శించుకున్న వైకాపా నాయకులు

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– సిసి రోడ్లకు భూమి పూజ**

**– గోకులం షెడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త**


సిసి రోడ్లకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల పరిధిలోని 80- బన్నూరు గ్రామంలో సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఆయనకు బిసి కమిటి చైర్మెన్ పరమేశ్వరరెడ్డి, ఎంపీడీవో గోపికృష్ణ, తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌లు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. అలాగే గ్రామంలో రైతు రవి నిర్మించుకున్న గోకులం షెడ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అధికారంలో ఉన్న వైసీపీ పంచాయతీలను, గ్రామాల అభివృద్ధి, రైతులను విస్మరించిందని కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఎక్కడ రాజీ పడకుండా గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, అభివృద్ధి దిశలో మరింత ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, సొసైటి చైర్మెన్ శ్రీనివాసులు, తర్తూరు ఆలయ కమిటి చైర్మెన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, అశోక్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, సుధాకర్, రవికుమార్ యాదవ్, శ్రీనివాస గౌడ్, వెంకట రమణ, లక్ష్మణగౌడ్, శేఖర్ గౌడ్, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, బాష, అడ్డాకుల ప్రసాద్, అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ నాగేంద్ర, పిఆర్ఎఇ బషీర్, ఎపియు రేష్మా, ఎస్సై మల్లిఖార్జున, ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతగా ఉంచాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** గ్రామాన్ని స్వచ్ఛతగా ఉంచాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని టీడీపీ నాయకులు,అధికారులు అన్నారు. శనివారం స్వచ్ఛా ఆంధ్రా,స్వచ్ఛా దివాస్ కార్యక్రమంపై గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛారథంను ప్రారంభించారు. గ్రామాన్ని, విధుల్లో,ఇంటి పరిసరాలో స్వచ్ఛాగా ఉంచాలని ప్రజలకు తెలియజేశారు. పచ్చదనాన్ని కాపాడు కోవాలని నినాదాలు చేశారు. స్వచ్ఛా రథం ద్వార చెత్తాను సేకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలలిత,డిప్యూటీ ఎంపిడిఓ చక్రవర్తి,గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్‌గౌడ,టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి,తిప్పయ్య,సింగల్ విండో డైరెక్టర్ ఏఈఎన్ ప్రసాద్,ఆదాం,శావర్కర్లు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** స్థానిక ఏపీ మోడల్ స్కూల్ గోరుమానుకొండలో ఫిబ్రవరి 23వ తేదీ సోమవారం నుండి జరగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ టీ.మరియా దాస్ శనివారం తెలిపారు. ఈ సెంటర్లో పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సరైన సమయానికి హాజరు కావాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని అన్నారు. ఆర్టీసీ సహకారంతో బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులందరూ హాల్ టికెట్లతోఉదయం8. 30 నిమిషాలకు పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు. పరీక్షలు మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో నిర్వహిస్తారని ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని సూచించారు.

# గంజహళ్లి ఉరుసులో 22 డ్రోన్ కెమరాలతో ప్రత్యేక నిఘా

**- 150 మంది పోలీసులు బందోబస్తు -గంజహళ్లి నుంచి గోనెగండ్లకు రాకపోకలు నిషేదం సీఐ**



**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** గంజహళ్లి గ్రామంలో వెలసిన బడేసాహెబ్ స్వామి ఉరుసులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకొకుండా ముందస్తు చర్యలలో బాగంగాగ్రామంలో 22 డ్రోన్ కెవ రాలు, బాడీఓన్ కెమరాస్, హ్యాడీ కెమరాస్ తో పగలు, రాత్రి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ చంద్రబాబా తెలిపారు. ఆయన మాట్లాడుతూ గంజహళ్లి ఉరుసుకు ఆది, సోమ వారాలలో భక్తుల తాకిడి ఎక్కువగాఉంటుందన్నారు. అలాగే చైన్ స్నాకర్‌ల పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అందుకుగాను 150 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజహళ్లి గ్రామం మీదుగా గోనెగండ్లకు వాహనాల రాకపోకలను నిషేధించినట్లు ఆయన తెలిపారు. గోనెగండ్లకు వచ్చే వారు అగ్రహరం, కడివెళ్ల, కందనాతి, గుడికల్ నుంచి ఎమ్మిగనూరు మీదుగా గోనెగండ్లకు చేరుకోవాలని సూచించారు. ఉరుసులో ఆల్లర్లకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తగదు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు లింగాల నాగరాజు ఆరోపించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మిట్టకందాల వైపు వెళ్లే మలుపు వద్ద నిరుపయోగంగా ఉన్న పాత ఇనుప విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని ఎన్నోసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆయన విమర్శించారు. ఆ స్తంభం కారణంగా పాఠశాల బస్సులు, భారీ వాహనాలు తిరగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కర్నూలు మరియు ఆత్మకూరు వైపు నుంచి వచ్చే బస్సులు ట్రాఫిక్ సమస్యలకు గురవుతున్నాయనితెలిపారు. ఇప్పటికే పలు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాలలో రహదారుల వెంట, పొలాలలో నేలవాలుతున్న విద్యుత్ స్తంభాలను తొలగించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మండల విద్యుత్ అధికారులు అప్రమత్తమై ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# కూరగాయల మార్కెట్లో అగ్నిప్రమాదం





**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్లో తెల్లవారుజామున ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో ఐదు అంగళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. వ్యాపారం కోసం అంగళ్లో పెట్టుకున్న కూరగాయలు మొత్తం కాలి బూడిద అయ్యాయి. ఓ దుకాణంలో కుట్టు మిషన్ లు సైతం కాలిపోగా, ఐదు దుకాణాలు కలిపి సుమారు మూడు లక్షలు దాక నష్టం వాటిల్లిందని,ఈ ప్రమాదంతో తమ జీవనాధారం కోల్పోయామని తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

# అదుపు తప్పి డ్రైనేజీలో దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:**

ఆదోని,హొళగుందకు నడుస్తున్నా ఆర్టీసి బస్సు శనివారం నాగనాథహల్లి గ్రామం వద్ద అదపు తప్పి డ్రైనేజీలోకి దూసుకెళ్లింది. ఆసలే రోడ్లు అధ్వాన్నంగా ఉండడంతో బస్సు డ్రైవర్లుకు ఎటు నడపాలో అర్థం కావడంలేదు. రోడ్డు దుస్థితి కారణంగా ఆదోని డిపోకు చెందిన బస్సు అదుపు తప్పి డ్రైనేజీలోకి దూసుకు పోయింది. వెంటనే ప్రయాణీకులు,గ్రామస్తుల సహకారంతో బస్సును తోయించారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. త్వరగతిగా రోడ్డునిర్మాణం చేపట్టాలని ప్రయాణికులు సంబంధిత అధికారులను ఈ సందర్భంగా కోరారు.

సూర్య www.suryaa.com
ఆదివారం | 22 ఫిబ్రవరి 2026

# ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా

**- ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను పరిశీలన**
**- ట్రామా, క్రిటికల్ కేర్ సెంటర్లను తీసుకొస్తా**
**-స్వర్ణాంధ్రా- స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :**ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి ఆరోగ్యానికి భరోసా కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగాఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిసరాలను పరిశుభ్రత గురించి పరిశీలించి అక్కడ ఉన్న రోగులు, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రతి అంశంలోనూ డబల్ ఇంజన్ సర్కార్ గా ముందుకు పోతున్నారని తెలిపారు. ఎమ్మిగనూరులో కూటమి ప్రభుత్వం వచ్చాక 100 పడకల ఆసుపత్రి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ ఆస్పత్రిని పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ముఖ్యంగా ఎమ్మిగనూరుకు ట్రామా, క్రిటికల్ కేర్ సెంటర్లో చాలా అవసరమని దానిని త్వరలోనే తీసుకొస్తానని తెలిపారు. ఆసుపత్రి ఆవరణంలో పాత భవనాలు ఆధునికరణ, కూర్చోడానికి షెడ్ల నిర్మాణం, అవుట్ పోస్ట్ వంటి ఏర్పాటు చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం టిడిక్కో గృహాలు 5 ఏళ్లలో ఒక్కరికి ఇవ్వకుండా కేవలం రంగులు మాత్రమే పూసిందన్నారు.ఉగాదిలోపు లబ్ధిదారులందరికి గృహాలను అందిస్తామనిస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఆది నాగేష్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, హెచ్ డిబి సభ్యులు రామకృష్ణ నాయుడు, సురేష్ చౌదరి, అంబేద్కర్, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు రాందాస్ గౌడ్, నరసింహ దామా, హుసేన్ పీరా, కటారి రాజేంద్ర, రంగస్వామి గౌడ్, ధర్మపురం గోపాల్, సోమల గూడూరు బాషా, ఇషాక్, అమానుల్లా, మిఠాయి నరసింహులు, మన్సూర్ బాషా, జయన్న,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

## కోలాహలంగా దేవమ్మదేవి ప్రాణ ప్రతిష్ఠ,ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు

**★ హజరైన అశేష భక్తజనం**


ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం

**హొళగుంద,మేజర్న్యూస్ః** హొళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో నూతన ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం,దేవమ్మదేవి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు కోలహలంగా జరిగాయి. ఆంజనేయస్వామికిపునఃవిగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని దాతులు హనుమంతరెడ్డి, మాజీ మండల జెడ్పిటిసి సభ్యుడు తిమ్మారెడ్డి,శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.వేద పండితులు జెకె నరసింహచార్, పురోహితులచే ఆంజనేయస్వామి పునః విగ్రహ ప్రతిష్టాపన నూతన గోపుర కళస ప్రతిష్టాపన,ధ్వజస్తంభం కార్యక్రమాలను నిర్వహించారు.ఆలయంలో భక్తులు జై శ్రీరామ్,హై గోవింద నినాదాలతో కార్యక్రమాలను విశేషంగా నిర్వహించారు.భక్తుల నినాదాలతో దేవాలయం మోర్మోగింది. మహామంగళరాతి,తీర్థ ప్రసాదం,భక్తుల అన్నప్రసాదం అందించారు.ఆదేవిధంగా దేవమ్మ దేవి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు భక్తులు విశేషంగా నిర్వహించారు.కార్యక్రమంలో భక్తుల కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు,వేదబ్రహ్మణియుల మంత్రాలతో కార్యక్రమాలూ కన్నుల పండువగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో హజర్ అయ్యారు. కార్యక్రమంలో.కార్యక్రమంలో గజ్జహళ్లి రామ్మోహన్రెడ్డి,శివప్రకాశ్రెడ్డి,రాఘవేంద్ర రెడ్డి, సాయికిరణ్కుమార్రెడ్డి,భక్తులు పాల్గోన్నారు.


దేవమ్మ దేవి ప్రాణ ప్రతిష్ఠను నిర్వహించిన దృశ్యం

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

**-రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్రెడ్డి**
**-ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**బనగానపల్లె ,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. మధ్యాహ్నం బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి అంశాలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో అన్ని వర్గాల నుంచి నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి బీసీ

# పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**– స్వచ్ఛ రహిత వాహనం ప్రారంభం**
**–మంత్రాలయం సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి**

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు సొసైటీ చైర్మన్, టీడీపీ యువ నాయకులు రాకేష్ రెడ్డి, రాజారెడ్డిలు స్వచ్ఛ ఆంధ్ర డే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని స్వచ్ఛ రహిత వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసిఇ, ప్రతి గ్రామంలో ఉన్న ప్లాస్టిక్, స్టీల్, స్క్రాప్ వంటి వ్యర్థాలను సేకరించి కొనుగోలు చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం జరుగుతుందన్నారు. రోడ్డు – అభివృద్ధి దిశగా పర్యావరణం – పరిరక్షణ దిశగా గ్రామాలు – శుభ్రత దిశగా మంత్రాలయంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. అభివృద్ధి అంటే మాటల్లో కాదు, పనుల్లో చూపిస్తున్న నాయకత్వం ఇదే అని ప్రజలు అభిప్రాయపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహన్, తహశీల్దార్ రమాదేవి, సీడీపీఓ రాజేశ్వరి, పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ఉపేంద్రరెడ్డి, మాజీ జెడ్పిటీసీ ఆర్.లక్ష్మయ్య, మాలపల్లె వెంకటేష్, టౌన్ ఇంచార్జీ వరదరాజులు, ఆశోక్రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు తిమ్మప్ప, చేపల నాగేష్, ఎంపిటీసీ వెంకటేష్, మేకల నరసింహులు, మోజేస్దాసు, పవన్ కుమార్, రాజన్న, మేకల నరసింహా, రఘు, డిఎం నరసింహా, రఘు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భాజాపా తీరుపై కాంగ్రెస్ ధ్వజం

**-కాంగ్రెస్ కార్యాలయంపై దాడి దుర్మార్గం: ఏఐసీసీ సభ్యులు లక్ష్మీ నరసింహ యాదవ్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాజకీయాల్లో ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలకు తావుండాలి తప్ప, భౌతిక దాడులకు కాదని ఏఐసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ లక్ష్మీ నరసింహ యాదవ్స్పష్టంచేశారు. కర్నూలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై భాజపా యువమోర్చా కార్యకర్తలు జరిపిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసుల సమక్షంలోనే రౌడీ మూకలు దాడులకు తెగబడటం దురదృష్టకరమన్నారు.

**అసత్య ప్రచారాలు మానుకోవాలి:** తాను కర్నూలులో ఉంటే, రాహుల్ గాంధీతో ఉన్న పాత ఫోటోను అడ్డం పెట్టుకుని ఢిల్లీలో ధర్నా చేస్తున్నట్లు భాజపా శ్రేణులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ విధానాలపై విమర్శలు :** భాజపా సర్కార్ అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వల్ల నిరుద్యోగులు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బడా వ్యాపారవేత్తల రుణాలు మాఫీ చేస్తూ, సామాన్య రైతుల ఆస్తులను జప్తు చేయడం ఏంటని నిలదీశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఉరుసులో తీరని దాహర్తి - నీరు లేక వెలవెల పోతున్న ఎల్లెల్సీ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన మహాత్మా బడేసాహెబ్ స్వామి ఉరుసులో ఈ ఏడాది నీటి కష్టలు తప్పడం లేదని భక్తులు తెలుపుతున్నారు. గతంలో ప్రతి ఏడాది ఉరుసు సమయంలో ఎల్లెల్సీ కాలువలో నీరు ఉండటంతో భక్తులు ఆ నీటిని డ్రమ్ములు, నీటి ట్యాంకలతో గంజహళ్లికి తీసుకెళ్లేవారు దీంతో వారికి తాగునీటి కష్టాలు తప్పేవి. అయితే. ఈ ఏడాది ఎల్లెల్సీ కాలువకు గత నెలలోనే నీటి విడుదల నిలిచిపోవడంతో నీటకష్టాలు మొదలయ్యాయి.ఆది,సోమ,మంగళవారాలలో జరుగుతున్న ఉరుసు కార్యక్రమానికి వెళ్లే. భక్తులకు నీటి కష్టలు తప్పవని భక్తులు వాపోతున్నారు. అయితే బడేసాహేబ్ ఉరుసు మహోత్సవంకు తాగునీటి సమస్య రాకుండ ఉండేందుకు గాను ఆర్డ్బ్యుఎస్, పంచాయతీ అధికారులు 25 నీటి ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. దాదాపు 2 లక్షల మంది హజరయ్యే ఉరుసుకు ఆ ట్యాంకర్లనీరు ఎంతమాత్రం సరిపోవని భక్తులు తెలుపుతున్నారు. ఇప్పటికే ఎండ మండిపోతుండటం 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుండటంతో నీటి కష్టలు తప్పవని భక్తులు భావిస్తున్నారు.


నీరు లేక వెలవెల పోతున్న గోనెగండ్ల ఎల్లెల్సీ కాలువ



## స్వచ్ఛ రథం ప్రారంభం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆవరణలో స్వచ్ఛ రథంనీ ప్రత్యేక అధికారి రాజు ఎంపీడీవోచంద్రశేఖర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలో పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రభుత్వం గ్రామ స్థాయిలో పారిశుధ్యాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఏపిఎం ఉమామహేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో, ఈవో ఆర్ డి సులోచన, సీసీ కృష్ణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కలాం, రాజశేఖర్, శంకర్ స్వామి, పాల్గొన్నారు

## టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి

**– పార్టీకి కార్యకర్తలే అసలైన బలం – రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మెన్ మాన్వి దేవేంద్రప్ప**

**ఆదోని, మేజర్న్యూస్:** టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పేర్కొన్నారు. ఈ సమావేశానికి టీడీపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పలు పాల్గొన్నారు. శనివారం కర్నూలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి మండల స్థాయికి వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. పార్టీ కార్యకర్తలే అసలైన బలం, స్థానికంగా టీడీపీ మరింత బలోపేతం కావాలంటే ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలన్నారు.ప్రతి గ్రామంలోను,ప్రతి బూత్ స్థాయిలోను టీడీపీ శ్రేణులు సమర్థవంతంగా పని చేయాలన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప

## క్రైస్తవ సమాధుల స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ ః** నగర శివారులోని సుంకేసుల రోడ్డులో ఉన్న క్రైస్తవుల స్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సుంకేసుల రోడ్డులో ఉన్న స్మశాన వాటిక వద్ద క్రైస్తవ ఐక్య సంఘం ఆద్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నగరంలోని పాస్టర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకుడు జాషువా డానియల్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రైస్తవ స్మశాన స్థలాలకు రక్షణ కల్పించాలన్నారు. ఆక్రమణదారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పీఎఫ్ లెక్కలపై మున్సిపల్ ఉపాధ్యాయుల నిరసన బాట

– రెండేళ్లుగా మున్సిపల్ ఉపాధ్యాయుల ఎదురుచూపులు
– సమాచారం ఇవ్వడంలో తాత్సారం ఎందుకు?
–స్పష్టత ఇవ్వాలని ఏపీ ఎమ్‌టీఎఫ్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాల నంచి మినహాయించిన పీఎఫ్ లెక్కలపై మున్సిపల్ ఉపాధ్యాయులు నిరసన బాటకు సిద్ధమవుతున్నారు. శనివారం పట్టణంలోని నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య నంద్యాల జిల్లా కార్యవర్గం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. రెండేళ్లుగా ప్రావిడెంట్ ఫండ్‌ను ఉపాధ్యాయుల వ్యక్తిగత జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయడం లేదని ఆరోపించారు. పీఎఫ్ మొత్తం ఎంత ఉందో తెలియని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. మున్సిపల్ కార్యాలయ అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దస్తగిరి, ప్రధాన కార్యదర్శి నాగ శేషులు,నంద్యాల పట్టణ అధ్యక్షుడు దేవేంద్ర, కార్యదర్శి మహేంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆనంద్, సురేష్, శివకుమార్, ప్రసాద్‌రెడ్డి, రఫి, శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, రవికుమార్‌శర్మ,ఫైజు రహమాన్, వెంకటేశ్వర్లు, మహేష్, ప్రసాద్, సీతారామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య , తిరుపాల్, పద్మజ, స్వాతి, పద్మావతి, ప్రకాశమ్మ, ముంతాజ్ బేగం, స్వేతబాయి, వరలక్ష్మి, పద్మారెడ్డి, నళిని తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత మండలంగా చేద్దాం


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి :మేజర్ న్యూస్ :** ప్రజలందరి సహాయ,సహకారాలతో చాగలమర్రి మండలాన్ని చెత్త రహిత మండలంగా చేద్దామని మండల ప్రత్యేకాధికారి,జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి జగ్గయ్య, తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ పిలుపునిచ్చారు. చాగలమర్రి పట్టణంలోని పాత మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్యాన్ని పెంచడం, చెత్త రహిత సమాజం మరియు పర్యావరణ స్పృహను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీవీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీఓ తారకేశ్వరి, ఏఈ నవీన్,ఆర్‌ఐ సత్తార్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల,వీపీఓ నాగమ్మ, సచివాలయాల సిబ్బంది, అంగన్‌వాడీలు, పంచాయతీ సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

### రహదారి భద్రత నియమాలు పాటిస్తే
## ప్రమాదాల నివారణ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బైక్‌లు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్, భారీ వాహనాలు ఓవర్‌లోడ్ వెళ్లకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా కట్టడి చేస్తే ప్రమాదాలు నివారించవచ్చని ఆయన పోలీసులకు సూచించారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఓవర్ స్పీడ్ చేసిన 810 మందిపై, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన 642మందిపై, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసిన 270 మందిపై ఈచలానా జరిమానాలు నమోదు చేశామన్నారు. అదేవిధంగా డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో 1187మంది, ఓపెన్ డ్రింక్ 2137మందిపై కేసులు నమోదయ్యాయని అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తేనే ప్రమాదాలు నివారించడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

## వైసీపీ రాష్ట్ర రైతు విభాగం సహాయ కార్యదర్శిగా రత్నబాబు


మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డితో రత్నబాబు చౌదరి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి


వీరగంధం రత్నబాబు చౌదరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుంచి పార్టీ కోసం ఎంతో కష్టపడిన రత్నబాబును తెలుగుదేశం పార్టీ గుర్తించలేదు. ప్రస్తుతం ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఆయనను గుర్తించి రాష్ట్ర స్థాయి పదవిని అప్పగించింది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం సహాయ కార్యదర్శి రత్నబాబును ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో సరిగ్గా కరోనా సమయంలో ఆయన తెలుగుదేశం పార్టీని వీడి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గత ఎన్నికల్లో ఆయన ఆ పార్టీ గెలుపుకోసం కష్టపడ్డారు. శిల్పా కుటుంబంతో మంచి సంబంధాలు ఉండటం ఆయనకు కలిసివచ్చింది. స్వతహాగా వ్యాపార వేత్త, రైతు కుటుంబం నుంచి వచ్చిన రత్నబాబును రైతు విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించింది.

# హోరాహోరీగా బండలాగుడు పోటీలు


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని వెంకటాంపల్లి గ్రామంలో శ్రీభవాని శంకర దేవాలయ తిరునాళ శుభసందర్భంగా న్యూకేటగిరి విభాగంలో హోరాహోరీగా బండలాగుడు పోటీలు శనివారం జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పోటీలను ప్రారంభించగా, గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా శివాలయంలో పూజలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వృషభాల యజమానులకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ చేతుల మీదుగా నిర్వాహకులు వెంకటాంపల్లి గ్రామానికి చెందిన సుంకర నాగార్జునకుమార్ నగదు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం, రాయవరం గ్రామానికి చెందిన వృషభాలు మొదటి స్థానంలో నిలిచి రూ.50వేలు నగదును గెలుచుకున్నాయి. అదేవిధంగా 2వ బహుమతి రూ.40వేలు, 3వ బహుమతి రూ.30వేలు, 4వ బహుమతి రూ.20వేలు, 5వ బహుమతి రూ.10వేలు, 6వ బహుమతి రూ.5వేలను వృషభ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ మెట్టుపల్లె సుదర్శన్, నాయకులు వై.లక్ష్మీనారాయణయాదవ్, ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఖాజాపీరా, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాజా నారాయణమూర్తి, ప్రిన్సిపాల్ మధుకుమార్, వెంకటాంపల్లె కుమార్, సాధనగిరి మోహన్, జె.ప్రభాకర్, డి.ప్రకాష్, ఎం.రమణయ్య, ఎస్.రాముడు పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్

– తెగిపోయిన చెవిని అతికించిన ప్లాస్టిక్ సర్జన్ డా.శ్రీ హర్ష


ప్రమాదశాత్తు తెగి పోయిన చెవి భాగం


బాధితురాలు కృష్ణవేణి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాలలోని శాంతిరామ్ ఆసుపత్రిలో శనివారం అరుదైన ఆపరేషన్ చేశారు. తెగిపోయిన చెవిని ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ శ్రీహర్ష అతికించారు. ఆధునిక వైద్య సాంకేతికత, వైద్యుల అసాధారణ నైపుణ్యం కలిస్తే ప్రాణాపాయం నుంచే కాకుండా కోల్పోయిన శరీర భాగాలను తిరిగి పొంద వచ్చని నంద్యాల శాంతిరామ్ వైద్యులు నిరూపించారు. వివారాల్లోకి వెళితే...పొలం పనిలో ప్రమాదవశాత్తు తెగిపోయిన ఒక మహిళా రైతు చెవిని అత్యంత క్లిష్టమైన ప్లాస్టిక్ సర్జరీతో విజయవంతంగా అతికించారు. నంద్యాల జిల్లాకు చెందిన కృష్ణవేణి అనే మహిళా రైతు తన పొలంలో వరి కోత మిషన్ వద్ద పనులు నిర్వహిస్తుండగా ఊహించని ప్రమాదానికి గురయ్యారు. మిషన్ ప్రక్క నుంచి వెళ్తున్న సమయంలో ఆమె ఎడమ చెవి పూర్తిగా తెగి శరీరం నుంచి వేరుపడింది. గమనించిన తోట కూలీలు వెంటనే అప్రమత్తమై తెగిపోయిన చెవి భాగాన్ని భద్రపరిచారు. బాధితురాలిని వెంటనే శాంతిరామ్ ఆసుపత్రికి తరలించారు. ప్లాస్టిక్ సర్జరీలో నిపుణులైన శ్రీహర్ష వెంటనే బాధితురాలిని పరీక్షించారు. తెగిపోయిన భాగాన్ని తిరిగి అతికించారు. మైక్రో వాస్క్యులర్ పెప్లంటేషన్ అనే వైద్య శాస్త్రంలో ఒక సవాలుతో కూడుకున్నది అయినప్పటికి డా. శ్రీహర్ష వైద్యబృందం గంటల తరబడి శ్రమించారు. సర్జరీలోని ప్రధాన అంశాలను వైద్యులు వివరిస్తూ ప్రమాదం జరిగినప్పుడు శరీర భాగాలు తెగిపోతే ఆందోళన నచెందకుండా ఆ భాగాన్ని తడి లేని క్లీన్ ప్లాస్టిక్ కవర్‌లో పెట్టాలన్నారు. దానికి ఐస్ ముక్కలు ఉన్న మరో కవర్‌లో ఉంచాలన్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకొని రావాలన్నారు. బాధితురాలు ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారన్నారు. అతికించిన చెవికి రక్తప్రసరణ సాధారణంగా జరుగుతుందన్నారు. తన ముఖం వికృతంగా మారిపోతుందేమోనని భయపడిన బాధితురాలు కృష్ణవేణి తన చెవిని తిరిగి యధావిధిగా అమర్చినందుకు డా.శ్రీహర్షకు, శాంతిరామ్ ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలందరికీ ఉచిత వైద్య సేవలు

– మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి


డాక్టర్లతో సమస్యలపై చర్చిస్తున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** పేదలందరికి ఉచిత వైద్య సేవలు అందుబాటులో తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రి నూతన ఆపరేషన్ థియేటర్, క్వాజువాలిటి వార్డులు మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్య సేవలను అందించాలని రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ విధానంపై అధికారులతో మంత్రి చర్చించారు. మౌళిక సదుపాయాలు, వైద్య పరికరాల అవసరాలపై కమిటి సభ్యులతో మంత్రి చర్చించారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామన్నారు. ఆసుపత్రిలో రోగులకు త్రాగునీటి సమస్య లేకుండా చూసేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తాన్నారు. పోస్టుమార్టం గది లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని డాక్టర్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వాటిని పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి సకాలంలో వైద్య సేవలు అందేలా డాక్టర్లు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవుడితో వైసిపి నీచ రాజకీయాలు


మాట్లాడుతున్న కూటమి నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** వైసిపి నాయకులు దేవుడితో నీచ రాజకీయాలు చేస్తున్నారని, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఫోటోలను శాసనమండలిలో ప్రదర్శిస్తూ అపవిత్రం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి టీజీ భరత్, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ, జనసేన జిల్లా అధ్యక్షులు సురేష్, బిజెపి నాయకులు మురళీలు అన్నారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డికి, వైసిపి నేతలకు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే లెక్కలేదని మండిపడ్డారు. దేవదేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి వైసిపి నేతలు దిగజారారన్నారు. టిటిడి నిధులను దారి మళ్లించి తిరుపతి నగరపాలక సంస్థ పేరిట కోట్లు దోచుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 2500దేవాలయాల ట్రస్టులను నిర్వీర్యం చేసి హిందూమతంపై దాడి చేశారన్నారు. వైసిపి నాయకులు చేసిన తప్పులను ఒప్పుకుని దేవుడిని క్షమాపణ వేడుకుంటేనే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, విక్రం సింగ్, సంజీవ లక్ష్మి, షేక్ ముంతాజ్, సోమిశెట్టి నవీన్, జూటూరు రవికుమార్, అబ్బాస్, నంద్యాల నాగేంద్ర, రాజశేఖర్ రెడ్డి, గట్టు తిలక్, జేమ్స్, రాజు యాదవ్, రామాంజనేయులు, మల్లికార్జున గౌడ్, జకియా అన్సారి, వినోద్ పాల్గొన్నారు.

## నేడు గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ఈనెల 22వ తేదిన గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు డోన్ గంగపుత్ర సంఘం, ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం గణపతి పూజ, పరిషత్, పంచగవ్యప్రాశన, దేవి మూలమంత్ర హోమాలు, కళా హోమాలు, ప్రతిష్టా హోమాలు 11:52 గంటలకు యంత్ర ప్రతిష్ట, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట కళాన్యాసములు, మహాపూర్ణాహుతి, మండప, ఉద్వాసన, అవబృతము నిరాజన మంత్ర పుష్పాలు, వేద ఆశీర్వచనము, ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం రూ. 1:00 గంటకుభక్తాదులందరికి అమ్మవారి ప్రసాదము అందించడం జరుగుతుందన్నారు. భక్తులు ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని శ్రీఅమ్మవారి తీర్థప్రసాదాలు, స్వీకరించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు.

## 132వ ఆత్మబంధు అనాధ అంత్యక్రియలు


అనాథ శవానికి అంత్యక్రియలు చేసిన సేవా సమితి సభ్యులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ద్రోణాచలం సేవా సమితి ఆధ్వర్యంలో 132వ ఆత్మబంధు అంత్యక్రియలను శనివారం నిర్వహించినట్లు సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ డోన్ రైల్వేస్టేషన్ 2వ ప్లాట్‌ఫారం మీద గుర్తుతెలియని వ్యక్తి చనిపోయాడని, అతని దగ్గర ఎటువంటి ఆధార్‌కార్డు, తనకు సంబందించిన గుర్తింపు కార్డులు లేనందువలన తను ఒక అనాధ వ్యక్తికి అంత్యక్రియలు చేయమని రైల్వే జీఆర్‌పి పోలీసు సిబ్బంది ద్రోణాచలం సేవా సమితి వారిని కోరగా, వారు మరణించిన వ్యక్తికి సాంప్రదాయ పద్దతిలో డోన్ హింధూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పుణ్య కార్యక్రమానికి అయిన ఖర్చు మొత్తం హైదరాబాద్‌కు చెందిన మిక్కెళ్ళ శ్రీనివాసులు భరించారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు ఆత్మబంధు టీం సభ్యులు గురుస్వామి, రైల్వే పోలీసులు జీఆర్‌పి పోలీసులు నరసింహులు, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంపొందించాలి

**డోన్, మేజర్‌న్యూస్‌:** ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంపొందించి, పరిసరాలను పరిరక్షించుకునే విధంగా వారిలో చైతన్యం తీసుకురావాలని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో జీరో వేస్ట్ లట్టర్ గవర్నెన్స్ థీమ్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల ముఖ్య అతిధిగా పాల్గొని, ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పనులను పరిశీలించి, పారిశుధ్య సిబ్బందిని అభినందించారు. ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంపొందించడం, చెత్తను వర్గీకరించి సక్రమంగా నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై ఎమ్మెల్యే కోట్ల ప్రత్యేక దృష్టిసారించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు పరిశుభ్రమైన వాతావరణంలో సేవలు పొందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## మాతృభాషకన్నతల్లి ప్రేమతో సమానం


తెలుగుతల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ రోడ్డ సుంకయ్య

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** కన్నతల్లి ప్రేమ ఏలాంటిదో మాతృభాష మమకారం, అనురాగం, అప్యాయత అటువంటిదని రావూస్ కళాశాల ప్రిన్సిపల్ రోడ్డ సుంకయ్య అన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని రావూస్ జూనియర్ కళాశాలలో తెలుగు తల్లికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. రోడ్డ సుంకయ్య మాట్లాడుతూ 1952 ఫిబ్రవరి 21తేదిన ఐక్యరాజ్యసమితి భారతదేశంలో ఉన్న వివిధ రాష్ట్రాలలో వారి వారి మాతృభాషను గుర్తించిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల కూడా వారి బాషకు సంబంధించిన విధంగా ఉండాలని చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. మనదేశంలో ఇవిధ బాషలు ఉన్నప్పటికి తెలుగు బాషకు ప్రపంచంలో ప్రత్యేకంగా గుర్తింపు ఉందన్నారు. తెలుగు వారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఇతరులకు ఆదర్శంగా నిలవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య చిలకల బాలరాజు, షణ్ముఖ, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తమిళనాడు యాత్రికుడు మృతి

**చాగలమర్రి : మేజర్ న్యూస్ :** తమిళనాడుకు చెందిన సుమారు 40 మంది యాత్రికులు అహోబిలం వెళ్తూ చాగలమర్రి మండలం పెద్ద బోధనము సమీపంలోని రాంపల్లి మెట్ట దగ్గర ఎన్ హెచ్ -40 హైవే పైన 21.02.2026 వ తేదీ తెల్లవారుజామున 05.45 గంటలకు దిగి టాయిలెట్స్ కు వెళ్ళగా మురుగన్ ధనపాల్ , వయస్సు : 64 సం, నేరుంబార్ గ్రామం, చెంగలపట్టు జిల్లా, తమిళనాడు రాష్ట్రం అను వ్యక్తి రోడ్డు దాటుతుండగా టీఎస్ 03 ఈ ఎల్ 3536 అను నెంబర్ గల కారు డ్రైవర్ నవిలి వెంకట రెడ్డి, బోదుప్పల్ గ్రామం, తెలంగాణ రాష్ట్రం అను అతను కారును అతివేగంగా, అజాగ్రత్తగా, హారన్ కొట్టకుండా వచ్చి మురుగన్ ధనపాల్ ను ఢీకొనగా ఎగిరి క్రిందపడి తలకు గాయలై అక్కడికి అక్కడే చనిపోయినాడు. కేసు నమోదు చేసి ఎస్సై రాజారెడ్డి దర్యాప్తు చెయ్యడమైనది.

## చదువుతోపాటు క్రమ శిక్ష అవసరం

**చాగలమర్రి: మేజర్‌న్యూస్‌:** విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రమశిక్షణ అంతే అవసరమని చాగలమర్రి ఎంఈఓ 1- శేషయాన రెడ్డి తెలిపాడు. శనివారం మండలంలోని పెద్దబోధనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశా నిర్వహించారు. ఈ సమావేశం ఎంఈఓ శేషయాన రెడ్డి తెలిపాడు. ఆయన ప్రసింగిస్తూ విద్యతో పాటు క్రమశిక్షణ, సులువ పద్ధతిలో బోధనాంశము 6 లక్షణాలను బోధించాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ఛైర్మెన్ కాత్యాయని ఉపాధ్యాయులు దావూద్, మౌళి, రవి ప్రకాష్ రెడ్డి, సి ఆర్ పి వెంకట నారాయణ, అయ్యా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు కీలక చర్యలు

◆ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి


స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోట్ల, అధికారులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణకు కీలకమైన చర్యలు తీసుకుంటుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణకు ప్రభుత్వం చర్యలు ప్రారంభమైంది. అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన నూతన స్వచ్ఛ రథం వాహనాన్ని ఎమ్మెల్యే కోట్ల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడిఓ ప్రభాకర్ జిఎస్ డబ్ల్యు ఎస్ అధికారి శివకుమార్‌గౌడ్, టిడిపి నాయకులు మండల కన్వీనర్ మెట్టుపల్లి సుదర్శన్, వై.లక్ష్మీనారాయణయాదవ్, ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ నగిగడ్డ నాగేంద్ర, గొల్ల రామ్మోహన్‌యాదవ్, ప్రిన్సిపల్ మధుకుమార్, సీమ సుబ్బారెడ్డి, ఎస్.కె.వలి, కోదండరామయ్యాయాదవ్‌లు పాల్గొన్నారు.

### ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్యాపిలి పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్, పార్కింగ్ వంటి సమస్యలను ప్రయాణికులు ఇబ్బందులకు లేకుండా చర్యలు తీసుకోవాలని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. శనివారం బస్టాండ్‌లో వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలం కేటాయింపు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అలాగే బస్టేషన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. ప్రయాణికులకు మౌళిక వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## సాంజో చిన్నారుల పెద్దమనసు

◆ పునర్విక చికిత్స కోసం
రూ. 24,997 అందజేత


విద్యార్థులు సేకరించిన విరాళాన్ని సేవా సమితి సభ్యులకు అందిస్తున్న ప్రిన్సిపాల్

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ పట్టణంలోని సాంజో స్కూల్ విద్యార్థులు పెద్దమనసు చాటుకున్నారు. ఆపదలో ఉన్న చిన్నారి పునర్విక చికిత్స కోసం ద్రోణాచలం సేవా సమితి చేపట్టిన సేవా కార్యక్రమానికి సాంజో స్కూల్ చిన్నారులు తమవంతు చేయూతనిచ్చారు. సేవా సమితి విజ్ఞప్తికి స్పందించిన విద్యార్థులు దాతృత్వంలో తాము కూడా ముందుంటామని నిరూపించారు. రూ.24,997ల చందాల రూపంలో సమీకరించి అందజేశారు. చిన్నవయస్సులోనే సేవా భావాన్ని ప్రదర్శించిన విద్యార్థులను సేవా సమితి సభ్యులు అభినందించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి సాంజోస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ అనేట్, స్కూల్ యాజమాన్యం, అధ్యాపక బృందం విశేష సహకారం అందించారు. విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందించడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కరాటే మాస్టర్ రమణ, సుధాకర్, ఫోటోగ్రాఫర్ బాబా, షబ్బీర్, రమణ, క్యాంటీన్ షబ్బీర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శాయి స్పోర్ట్స్ హాస్టల్‌కు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి


నిరసన తెలుపుతున్న క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శాయి హాస్టల్‌కు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలని క్రీడా సంఘాల జేఏసి నాయకుడు నాగరత్నమయ్య, జిల్లా ఒలంపిక్స్ సంఘం కార్య నిర్వాహక కార్యద ర్శి సునీల్ కుమార్, బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు సురేష్ గౌడ్, జిల్లా ప్రైవేట్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు చిన్న సుంకన్న, జిల్లా తైక్వాండో సంఘం కార్యదర్శి సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాయి స్పోర్ట్స్ హాస్టల్‌ను తిరుపతికి తరలించేందుకు కుట్రలో భాగంగానే ఇప్పటివరకు అడ్మిషన్ నోటిఫికేషన్ ప్రకటించలేదన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కోచ్‌లు సెంటర్ ఇంచార్జ్‌గా ఉన్నారని వారు తిరుపతికి తరలించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ఇప్పటికైనా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు స్పందించి నోటిఫికేషన్ ఇవ్వాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరంచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు, భరత్, చరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థి జీవితంలో కీలకం

◆ ఎంపి బస్తిపాటి నాగరాజు


గతేడాది ప్రతిభ కనబరిచిన పది విద్యార్థులతో ఎంపి నాగరాజు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. శనివారం నగరంలోని ఎస్‌విఆర్ కాలనీలోని శ్రీలక్ష్మీ హైస్కూల్‌లో గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఎంపి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్ క్లాస్ అనేది ఒక విద్యా సంవత్సరం మాత్రమే కాదని, పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే కీలక దశ అన్నారు. ఉన్నత చదువులకు పదిలో వచ్చే మార్కులే కీలకంగా మారుతాయన్నారు. ఇక ఈ ఏడాది టెన్త్ క్లాస్ పరీక్షలు రాసే విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంశీ కృష్ణ, హెచ్‌ఎం లక్ష్మీరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదరంగం మేధా శక్తికి పరీక్ష

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** చదరంగం ఆట మేదాశక్తితో కూడుకున్నదని ఈ ఆట వల్ల మేదస్సు పెరుగుతుందని లిటి ల్ ఏంజల్స్ కరస్పాండెంట్ ఎంఎస్ ఇమ్మానియేల్ తెలిపారు. శనివారం పాఠశాలలో ఎంఎ సామ్యుయేల్ 25వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాల్లో చెస్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను పాఠశాల కరస్పాండెంట్ సామేల్, డీపౌల్ పాఠశాలల పాదర్ సతీష్‌లు ప్రారంభించారు. లిటిల్ ఏంజెల్, బృందావనం, జిబిఎం, డిపౌల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన డీపౌల్ పాఠ శాల విద్యార్థి రేవంత్, ద్వితీయ స్థానంలో డీపౌల్ విద్యార్థి శివకీర్తి, హసిని, తృతీయ స్థానం లిటిల్‌ఏంజెల్ పాఠశాల విద్యార్థి ధరణిధర్‌లకు మెమొంటోను అందజేశా రు. జూనియర్ విభాగం ప్రథమ స్థానంలో లిటిల్ ఏంజెల్ పాఠశాల విద్యార్థి అహిల్ ఖాన్‌కు, జిబిఎం పాఠశాల విద్యార్థిని శివతేజ, తృతీయ స్థానంలో లిటిల్ ఏంజెల్ పాఠశాల విద్యార్థి వెంక ట రమణకు బహుమతులను అందజేశారు. పాఠశాల ఏఓ అఫియా ప్రశాంత, ఉపాధ్యాయులు, అనిల్, అమీన్, రవి నాయక్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా తయారీపై కసరత్తు



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి : మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ల జాబితాను మార్చి 9వ తేదీ నాటికి సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. చాగలమర్రి పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో శనివారం మండల అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు విజయ్‌కుమార్‌కు, ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మండల స్థాయిలో ఓటర్ల జాబితాలను సులువుగా తయారు చేసేందుకు వీలుగా ఎలక్టోరల్ రోల్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఈఆర్ఎంఎస్) ను వినియోగించనున్నారన్నారు . కేంద్ర ఎన్నికల సంఘం సహకారంతో మండలం వారీగా ఓటర్ల జాబితాలు సేకరించి ఈఆర్ఎంఎస్ సర్వర్ల నుంచి జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక మార్చి 9న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఆ తర్వాత తుది ఓటరు జాబితా ప్రచురిస్తారన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశముందని వారు తెలిపారు. కార్యక్రమంరో మండల ప్రత్యేకాధికారి జగ్గయ్య,జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీఓ తారకేశ్వరి, మండల సర్వేయర్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ వల్ల పిల్లలలో నైపుణ్యం విలువలు

**చాగలమరి : మేజర్ న్యూస్ :** స్కౌట్స్ అండ్ గైడ్స్ వల్ల పిల్లలలో నైపుణ్యం విలువలు పెంపొందించుకోవచ్చని ,సమగ్ర శిక్ష అధికారి నిత్యానంద రాజులు అన్నారు. శనివారం మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో గల బర్డ్స్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పి .ఎం. శ్రీ ఫేస్ 1 అండ్ 2 ,ప్రథమ మరియు ద్వితీయ సోఫాన్ క్యాంప్ ను నంద్యాల ఏ.ఎం.ఓ మాధవి లత ఆల్టర్నేటివ్ స్కూలింగ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్, డిస్టిక్ సెక్రెటరీ తూర్పులింగారెడ్డిలు పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా ఈ కార్యక్రమా న్ని గురించివారు మాట్లాడుతూ సమాజంలో సేవలో ఒక ముఖ్య పాత్ర వహిస్తుందని మరియు ప్రథమ చికిత్స, కంపాస్, మ్యాపింగ్ ,ఎస్టిమేషన్ , మార్చ్ ఫాస్ట్ ఇవన్నీ కూడా నేర్చుకోవచ్చని పిల్లలకు సూచనలు ఇచ్చారు . కార్యక్రమంలో బర్డ్స్ స్కూల్ కరస్పాండెంట్ పాల్ రాజా రావు, ట్రెజరర్ సువర్ణ, అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాసులు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ మరియు గైడ్ కెప్టెన్ జి. ఆశాజ్యోతి,డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ కిషోర్ కుమార్ రెడ్డి, డి.ఓ.సి రమేష్ నాయక్, బేసిక్ గైడ్ కెప్టెన్ భారతి , స్కౌట్స్ మాస్టర్ కబీర్ అలాగే డిస్టిక్ హెడ్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లియో ఆంటోని పాల్గొనడం జరిగింది.

## ఆధునిక సాంకేతికతతో మై టీడీపీ యాప్



మై టీడీపీ యాప్‌ను విడుదల చేస్తున్న ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మై టీడీపీ యాప్‌ను రూపొందించదని టీడీపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మై టీడీపీ యాప్ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. అందులో భాగంగా పార్టీ సమాచారం నేరుగా కార్యకర్తలకు వేగంగా చేరేందుకు మై టీడీపీ ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. స్టేట్ టూ బూత్...లీడర్ టూ కేడర్ అనే నినాదంతో రూపొందించబడిందన్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యలకు సంబంధించిన సమాచారం క్షణాల్లో కార్యకర్తల మొబైల్‌కు చేరుతోందన్నారు. పార్టీకి సంబంధించిన ప్రతి ఆప్‌డేట్ నేరుగా కార్యకర్తలకు అందుతోందన్నారు. పోస్టర్‌పై ఉన్న క్యూర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సులభంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, రంగప్రసాద్, గోవిందనాయుడు, భాస్కర్, సైలాబ్, జయప్రకాష్, బాలు, జార్జి, శరత్, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలనకు నెరవాటి హాస్పిటల్ సేవలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఉన్న నెరవాటి మల్టి స్పెషాలిటి హాస్పటల్‌లో శనివారం టిబి రోగులకు పోషక ఆహార కిట్లను పంపిణీ చేశారు. హాస్పటల్ వైద్యులు నెరవాటి అరుణకుమారి, నెరవాటి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి టిబి ముక్తుభారత్ అభియాన్‌లో భాగంగా క్షయ మిత్ర కార్యక్రమం ద్వారా టిబి రోగులకు ప్రతి నెల ఉచితంగా పోషక ఆహారం కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. గత మూడు నెలలుగా ఈ సేవలను నిరంతరం కొనసాగిస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. సరైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా టిబి నుంచి త్వరగా కోలుకునే అవకాశం మెరుగు పడుతుందన్నారు. టిబి నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రైవేట్ వైద్య సంస్థలు కూడా సహకరించాలన్నారు . రోగులు వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీనివాస నగర్‌లోని సంజీవనగర్ సర్కిల్ వరకు జరుగుతున్న రహదారి నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిందని ఎస్‌డిపిఐ నాయకులు అన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు లేకుండా పనులు చేపట్టడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్‌డిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి హుసేన్ మాట్లాడుతూ సంజీవనగర్ గేటు నుంచి శ్రీనివాస సెంటర్ వరకు వన్ వే పనులు చేసి, వాహనాలను పద్మావతినగర్ వైపు మళ్లిస్తే సమస్య తగ్గుతుందని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో అధికారుల నిర్లక్ష్యం బాధాకరమన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై పోలీసులు దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం, పరిశుభ్రత ప్రాముఖ్యతను గుర్తించాలి

◆ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే గౌరుచరిత

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పచ్చదనం, పరిశు భ్రతతో ఓర్వకల్లు మండలాన్ని ఆరోగ్యవంత మైన మండలంగా తీర్చిదిద్దుకుందామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓ నాగ అనసూయ ఆధ్వర్యంలో నిర్వ హించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమా నికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఆసుపత్రి ఆవరణలో మండలాధికారులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మా ట్లాడుతూ ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడం, కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం ఈ కార్యక్ర మ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**ఆసుపత్రి అభివృద్ధికి రూ. 10లక్షలు మంజూరు**

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు సిఎస్ఆర్ కింద రూ. 10లక్షలు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మె ల్యే రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ కమిటీతో సమావేశమై సమస్యలను సమీక్షించారు. మెడికల్ ఆఫీసర్ డా. శ్రీకాంత్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల ను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ విద్యాసాగర్, ఈఓఆర్‌డి శాంతయ్య, ఎస్ఐ సునీల్ కుమార్, ఎంఈఓ ఓంకార్ యాదవ్, ఆర్‌డ బ్ల్యూఎస్ ఏఈ , పీఆర్‌ఏఈ, ఏఓ మధుమతి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి, మండల కన్వీనర్ నాగిరెడ్డి, బిసి సెల్ ఉపాధ్య క్షులు తలారి విజయుడు, సొసైటీ చైర్మన్లు నాగేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తెదేపా నాయకు లు, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, పెద్ద గిడ్డయ్య, రమణా రెడ్డి, కృష్ణయ్య చౌదరి, యేసేపు, కటిక హసన్, సర్కార్, ఎల్ఐసి మద్దయ్య, భాస్కర్ రెడ్డి, వాట ర్ షెడ్ కమిటీ చైర్మన్ పెద్ద స్వామి, రాజన్న, సిహెచ్‌ఎస్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### అసెంబ్లీలో నిమ్మల వ్యాఖ్యలు

# అర్ధరహితం



మాట్లాడుతున్న కెపిఎస్ అధ్యక్షులు శ్రీహర్ష

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజలు జీవనాధారంగా భావిస్తున్న గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని కెపిఎస్ అధ్యక్షులు శ్రీహర్ష అన్నారు. శనివారం బిర్లా కాంపౌండ్‌లోని కెపిఎస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ వివిధ సాకులు ప్రస్తావిస్తూ ప్రక్రియను వాయిదా వేయాలనే భావనతో మంత్రి వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. కెఆర్ఎంబి, సిడబ్ల్యూసి, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు అవసరమని పేర్కొనడం పరిపాలన ప్రక్రియలో భాగమేనని వాటిని సాధించేందుకు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతేనని గుర్తు చేశారు. తగిన సమన్వయం, చర్చల ద్వారా అనుమతులు పొందడం సాధ్యమేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం నాయకులు పులకుర్తి భాస్కర్ రెడ్డి, గూడూరు నాగిరెడ్డి, ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ మన్సూర్ రెహమాన్, కెపిఎస్ సభ్యులు నౌషాద్, హరినాథ్, శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంపై దాడి నీతిమాలిన చర్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై బిజెపి యువమో ర్చ కార్యకర్తలు దాడి చేయడం నీతిమాలి న చర్య అని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి యువమోర్చ కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం, గేటును డ్యామేజ్ చేసి ఫ్లెక్సీలు చింపేసి దాడి చేయడం అమానుషమన్నారు. రాహుల్ గాంధీని కఠిన పదజాలంతో విమర్శించడం బిజెపి గూండాలకే తగునని, కర్నూలు జిల్లాలో ఎప్పుడూ ఎరుగని రీతిలో వారు వ్యవహరించడం దారుణమన్నారు. ఇది పునరావృతమైతే భవిష్యత్తులో బిజెపి పార్టీ కార్యాలయాలు పెట్టుకోలేరన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఖాద్రీ పాషా, బజారన్న, షేక్ ఖాజా హుస్సేన్, రేపల్లె ప్రతాప్, అనంతరత్నం, సయ్యద్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించాలి



పోటీలను ప్రారంభిస్తున్న కాశిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కాశిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఓర్వకల్లు ఉరుసు వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా క్రీడా పోటీలను కూడా నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు మంచి వేదికలవుతాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు దాతల సహకారంతో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు శంకర్ రెడ్డి, శివకృష్ణా రెడ్డి, నాగలింగేశ్వర రెడ్డి, ఎంపిటిసి షేక్ ఉస్మాన్‌వలి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

**జనసేన నాయకులు ఆలా మోహన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆలా మోహన్‌రెడ్డి

డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌: ఈనెల 26వ తేది నుంచి ప్రారంభం కానున్న జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జనసేన నాయకుడు ఆలా మోహన్‌రెడ్డి జనసైనికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల ప్రమాధ భీమా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డోన్ నియోజకవర్గంలో గ్రామ గ్రామానా పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జనసేన అధినేత, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ పార్టీ కోసం రూ. 2కోట్ల రూపాయల సొంత నిధులు విరాళంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. పవన్ గొప్ప నాయకుడని, రాబోయే రోజుల్లో పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ఆయన ఆకాక్షించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు మౌలాలి, శ్రీనివాసులు, దస్తగిరి, వీరయ్య, రఘు, సాయి, దాదర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



### శనగల కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన మంత్రి



**బనగానపల్లె ,మేజర్ న్యూస్ :** బనగానపల్లెలో వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. శనివారం నాడు మార్కెట్ యార్డుకు చేరుకోగానే మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మాది రైతు అనుకూల రైతు పక్షపాతి ప్రభుత్వమ్ అని అన్నారు.రైతు ప్రయోజనాల కోసం అన్నదాతకు నష్టం రాకూడదనే ఆలోచనతో ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని రైతు అనుకూల నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చ నాయుడుకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.10 ఏళ్ల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ 2 గౌడౌన్లుకు శంకుస్థాపన చేసానని దాదాపు రూ 65 లక్షలతో చేపట్టిన ఈ గోడౌన్ల 50 శాతం పనులు మా హయాంలోనే పూర్తి చేశాం అనంతరం స్థానిక ఎమ్మెల్యే తాను నిర్మించ తలపెట్టాననే కక్ష సాధింపుతో ఈ గౌడౌన్ల పనులు ముందుకు సాగనివ్వలేదుగతంలో గౌడౌన్లు పూర్తి చేయాలని కోరుతూ ధర్నాలు కూడా చేయడం జరిగింది. కానీ గత ప్రభుత్వంలో వైసిపి నేతలు రైతుల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీంతో తిరిగి మేము అధికారంలోకి వచ్చాక పనులు పూర్తి చేసి రైతులకు అంకితమిస్తున్నాం అని తెలిపారు.నేడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు శ్రేయస్సు కోసం ఈ గోడౌన్లు పూర్తి చేశామని నేడు ప్రైవేటు గోడౌన్లలో ధరలు ఎక్కువ ఉన్న క్రమంలో ఇది రైతులకు ఎంతో ఉపయోగకరంఈ క్రాప్ బుక్ చేసుకొని రైతుల పంటలు కొనుగోలు చేయబడవు కాబట్టి ఇప్పటికైనా రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలి.శనగల కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కనీస మద్దతు ధర రూ. 5875 కు ఏపీ మార్ఖెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. శనగలు అమ్మదలచుకొను రైతులు ద్వారా రైతు సేవా కేంద్రాలలో ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి శనగలు ఎకరాకు 10 క్వింటాళ్లు పరిమితి లేకుండా తీసుకొనబడును అని తెలిపారు. జిల్లా మొత్తం 1,52,742 ఎకరాల్లో శనగ పంట సాగు చేయగా.. బనగానపల్లి నియోజకవర్గంలో 77,180 ఎకరాల్లో శనగ పంట పండించారని జిల్లాలో శనగ పంట ఉత్పత్తులు 1,52,742 మెట్రిక్ టన్నులు రాగా బనగానపల్లె నియోజకవర్గంలో 77,180 మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులు రావడం జరిగినది. జిల్లాకు సంబంధించి శనగలు కొనుగోలుకు 14,348 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇవ్వడం జరిగింది.పంటను అమ్మదలుచుకున్న రైతులు బనగానపల్లె, కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ లకు తీసుకురావాలి అని తెలిపారు.స్టోరేజీ కు సంబంధించి నంద్యాల వారి ద్వారా నిల్వ చేయడం జరుగుతుంది. రైతుల యొక్క పంట సొమ్ములు ఆధార్ లింక్ చేయబడిన బ్యాంకు ఖాతాకు జమచేయడం జరుగుతుంది.

## దొంగతనం కేసులో ముగ్గురు అరెస్టు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో చెత్తను ఏరుకొని జీవనం సాగించే ముగ్గురు వ్యక్తులతో పాటు మరో మైనర్ బాలుడిని దొంగతనం కేసులో నమోదు చేసినట్లు సిఐ మహేశ్వర రెడ్డి తెలిపారు. సిఐ మహేశ్వర రెడ్డి వివరాల మేరకు ఆత్మకూరు పట్టణం అర్బన్ కాలనీకి చెందిన



దొంగలను అదుపులోతీసుకున్న పోలీసులు

చెంచుగణేష్, పసుపుల సంజమ్మ, మాండ్ల నరసమ్మతో కలిపి మరో మైనర్ బాలుడిని దొంగతనంలో కేసులో అరెస్టు చేశామన్నారు. ఆత్మకూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో ఖాళీ బీరు సీసాలు, కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు ఏరుకొని జీవనం సాగించే వారు. అయితే సులభమైన పద్ధతిలో డబ్బు సంపాదనకు అలవాటు పడి పార్కింగ్ చేసిన లారీలు, ఇతర వాహనాల నుంచి బ్యాటరీలు, ఎవ్వరు లేని షాపుల వద్ద, ఇతర ప్రదేశాల్లో మోటర్ల దగ్గర కాపర్‌వైర్లు, ఇనుప వస్తువులు దొంగిలించి గణేష్‌కు చెందిన ఎపి22ఎక్స్9478 నంబర్ గల ఆటోలో వాటిని తీసుకెళ్ళి అమ్ముకొనే వారు. అలాగే నలుగురు కలిసి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో దొంగతనం చేసి ఆటోలో మార్కాపురం వైపు తీసుకెళ్తుండగా సమాచారం మేరకు డిఎస్పి రామాంజి నాయక్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకటనారాయణ రెడ్డి సిబ్బందితో కలిసి ముగ్గురు ముద్దాయిలు, ఓ మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి ఆటో,8 అమరాన్ బ్యాటీరీలు,సిసిటివి డివిఆర్, లారీ ఇనుపకట్టలు 6, కాపర్‌కేబుల్ వైర్, కొన్ని ఇనుప కడ్డీ ముక్కలను సీజ్ చేసి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

### అంగరంగ వైభవంగా
## గోదాగోకులం బ్రహ్మోత్సవాలు

- తొలి రోజు అంకురార్పణతో ప్రారంభమైన ఉత్సవాలు
- 27వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగర శివార్లలో ప్రతిష్టితమైన శ్రీ గోదా రంగనాధుల ఆలయంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శ నివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలి రోజైన శనివారం ఉదయం స్వామి వారికి సుప్రభాతం, విశ్వరూపసేవ, ప్రాతరారాధన, ఆర్చన, బాలభోగ నివేదన కార్యక్రమాలను నిర్వహించారు. సాయంకాలం శ్రీ విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణం, ఉత్సవానుజ్ఞ, స్వస్తివాచనం, విశ్వక్సేరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విక్వరణం, విశ్వక్సేన మర్యాద, అంకురార్పణం ధ్వజాదివాసం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు శేషవాహన సేవ, సాయంకాలం 6.30 గంటలకు కల్పవృక్షవాహన సేవ నిర్వహించనున్నారు. ఈ నెల 25వ తేదీన గజవాహన సేవ నిర్వహించనున్నారు. 27వ తేదీన 108 రజత కలశములచే తిరుమంజనం విశేష కార్యక్రమం నిర్వహిస్తామని వారు చెప్పారు.

### బైపాస్ రోడ్డు వీధుల్లో
## అంధకారం..!



కర్నూలు బైపాస్ రోడ్డులో వెలగని దీపాలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎల్ఈడి వీధి దీపాల నిర్వహణ లోపంతో పట్టణంలోని గోనెగండ్ల రోడ్డు, కర్నూలు బైపాస్ రోడ్డు వీధుల్లో అంధకారం నెలకొంది. శనివారం సాయంత్రం ఈ ప్రాంతాల్లో వీధి లైట్లు వెలగకపోవడంతో అంధకారంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### పౌరుల బాధ్యతాయుత సహకారంతోనే
# నదుల సంరక్షణ

కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి



కేసీ కెనాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, కమీషనర్

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** పౌరుల బాధ్యతాయుత సహకారంతోనే నదుల సంరక్షణ ఫలప్రదమవుతుందని, నగదులను కాపాడడం ప్రతి పౌరుని కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అన్నారు. శనివారం వినాయక ఘాట్ సమీపంలో కెసి కెనాల్‌లో కొనసాగుతున్న శుభ్రత పనులను నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కెనాల్ పరిసరాల్లో చెత్త పారవేయడాన్ని కట్టడి చేయడానికి మున్సిపల్ శానిటేషన్, జలవనరుల శాఖ సిబ్బంది ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. దెబ్బతిన్న రక్షణ వలయాల ను తక్షణమే పునరుద్ధరించాలని సూచించారు. కెనాల్‌లోకి మురుగునీరు ప్రవహిస్తున్న ప్రదేశాలను గుర్తించి, వాటి మళ్లింపుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు. నగర నడిబొడ్డున ప్రవహించే కెసి కెనాల్ నగర సౌందర్యానికి ప్రతీకగా నిలవాలని, అయితే పరిసర ప్రాంతాల నిర్లక్ష్యంతో అపరిశుభ్రత నెలకొనడం విచారకరమన్నారు. నీటి ప్రవాహం తగ్గిన వేళ దుర్వాసనలు, దోమల ప్రబలత వంటి సమస్యలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. రక్షణ కంచెలను ధ్వంసం చేసి వ్యర్థాలు పారవేయడం సమంజసం కాదని హెచ్చరించారు. కెనాల్ శుభ్రత, సంరక్షణకు ప్రజాధనం వినియోగమవుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. విజ్ఞతతో ఆలోచించి ప్రజలు చెత్తను మున్సిపల్ వాహనాలకే అప్పగించి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డా. నాగప్రసాద్ బాబు, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఆర్ రాజు, నాగేశ్వరరావు, మల్లికార్జున పాల్గొన్నారు.

## విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాయలసీ మ యూనివర్సిటీ పరిధిలోని శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఉస్సేన్ పీరా అనే విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఆర్‌పిఎస్ఎఫ్, బిసి విద్యార్థి సంఘాల ఆద్వర్యం లో శనివా రం సాయి కృష్ణ డిగ్రీ కళాశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సంద ర్భంగా ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి నాగార్జు




ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

న, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్, ఎఐఎస్ ఎఫ్ నగర కార్యదర్శి అశోక్, అధ్యక్షుడు అభి, ఆర్‌పిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ విద్యార్థి హుస్సేన్ పీరా మృతి అత్యంత అనుమానస్పదంగా ఉందని, ఈ ఘటనపై కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దని, విద్యార్థి మృతికి దారితీసిన పరిస్థితులు, కళాశాలలో ఉన్న ఒత్తిళ్లు, వేధింపులు, పరిపాలన లోపాలు ఉన్నాయా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతుడి కు టుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, అమర్, వేణు, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా నుంచే వడ్డెర సంక్షేమ కార్యక్రమాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** వడ్డె ఓబన్న సొంత జిల్లా అయిన నంద్యాల జిల్లా నుంచి వడ్డెర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏపి వడ్డెర అభివృద్ధి మరియు ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్లె ఈశ్వర రావు అన్నారు. అందులో భాగంగా వడ్డెర గ్రీవెన్స్ ప్రొగ్రామ్‌ను నంద్యా ల నుంచి మొదలుపెట్టినట్లు తెలిపారు. వ డ్డెర గ్రీవెన్స్‌కు మంచి స్పందన లభించింది. ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదట సారిగా నంద్యాలకు వచ్చిన ఈశ్వరరావును నంద్యాల వడ్డె రాజుల సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. నంద్యాల పట్టణంలోని 19వ వార్డు పొన్నాపురం కాలనీ బైపాస్ రోడ్డులోని శ్రీ ఓంకారేశ్వర కోదండ రామాయలంలో వడ్డె రాజుల సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వడ్డెర గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈశ్వరరావు మాట్లాడుతూ వడ్డెర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించామన్నారు. వీటిని ముఖ్యమం త్రి దృష్టికి తీసుకె ళ్లి పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. నంద్యాల పట్టణంలో వీర వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తన వతు పూర్తి సహకారం అందిస్తానన్నారరు. వడ్డె రాజులు నిర్మించిన శ్రీ ఓంకారేశ్వర కోదండ రామాలయ అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డె



మల్లె ఈశ్వరరావును సన్మానిస్తున్న
నంద్యాల జిల్లా వడ్డె రాజుల సంఘం ప్రతినిధులు

రాజుల సంఘం ప్రతినిధులు వడ్డే చంద్రగిరి వెంకటసుబ్బయ్య, మంజుల సుబ్బరాయుడు, జనార్ధన్, శ్రీను, కర్నూలు జిల్లా వడ్డె సంఘం అధ్యక్షులు జరపటి తిరుపాలుబాబు, నారాయణ, రామకృష్ణ, రాజు, వడ్డె ఓబన్న వారసుడు మంజుల బాల నరసింహుడు, సురేష్, నాగేంద్ర, శేషగిరిరావు, నాగేశ్వరరావు, వెంకటస్వామి, గోపాల్, మరియు పెద్ద సంఖ్యలో వడ్డెర రకుల బంధువులు పాల్గొన్నారు. చివరిలో మల్లె ఈశ్వరరావును ఘనంగా సన్మానించారు.